క్లుప్తంగా

కేసీఆర్ కిట్టు అందజేత



కేసీఆర్ కిట్టు అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

వలిగొండ : మండలంలోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని ఆరూర్ ఆరోగ్య ఉపకేంద్రంలో ప్రసవించిన లిఖితకు శుక్రవారం జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి చేతులమీదుగా కేసీఆర్ కిట్టు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్టెడి జయమ్మ, మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి, డాక్టర్ జ్యోతి పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

ఆత్మకూరు(ఎం) : మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బండారు యాదగిరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం అధ్యక్షతన జరగనున్న సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో పాల్గొనాలన్నారు.

నేడు ఇంటర్వ్యూలు

రాజాపేట : మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికకు శనివారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీఓ దినకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సంబంధిత పత్రాలతో ఎంపీడీఓ కార్యాలయంలో హాజరు కావాలని కోరారు.

కరపత్రం విడుదల

రాజాపేట : మండలంలోని రఘునాథపురంలో ఆదివారం చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత వైద్యశిబిరానికి సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్‌గౌడ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్రం సిద్ధిరాములు, బాలరాజు, కటకం చిన్న వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రామన్నపేట : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామన్నపేట ఎస్ఐ లక్ష్మయ్య అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. బ్యాంకుల ఖాతాదారులకు లింక్‌పై క్లిక్‌చేసి కేవైసీ ఆప్‌డేట్ చేసుకోమని కోరవని, అపరిచిత వ్యక్తులు క్యూఆర్ కోడ్ పంపించి స్కాన్ చేస్తే డబ్బులు వస్తాయని చెప్పావని టెలికాం సంస్థలు కేవైసీ అప్డేట్ చేస్కోమని మేసేజ్ చేయరన్నారు. వివ సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.

ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించాలి

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీలోని ప్రతి ఇంటి నుంచి పారిశుద్ధ్య కార్మికులు చెత్తను సేకరించాలని మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం భువనగిరి పట్టణంలోని డంపింగ్ యార్డులో పారిశుద్ధ్య రికార్డులను పరిశీలించారు. అనంతరం చెత్త సేకరణ ఆటో కార్మికులతో మాట్లాడారు. చెత్త సేకరణ చేసే సమయంలో చెత్త సేకరణ పాయింట్ నుంచి కాకుండా ఇంటి వద్ద నుంచి చెత్త సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

చౌటుప్పల్ : మండల పరిధిలోని పంతంగి గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు కాకి సుందరయ్యతో పాటు పలువురు నాయ కులు శుక్రవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో దిండు శ్రీకాంత్, బోయ శ్రీను, నేరడి సాయికుమార్, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాల పరిశీలన

ఆలేరురూరల్ : మండలంలోని గొలనుకొండ ప్రభుత్వ పాఠశాలను జెడ్పీటీసీ కుడుదల నగేష్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి జిల్లా పరిషత్ నిధుల నుంచి రూ.5లక్షలు మంజూరు చేస్తామని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కృష్ణమూర్తి, సురేందర్ రెడ్డి, సంతోష్, నర్సింహులు, సింగిల్ విండో డైరెక్టర్ భిక్షపతి, వీరస్వామి, పీఈటీ పూల నాగయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

క్రీడా దుస్తుల పంపిణీ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో గాంధీనగర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలు కొనసాగుతున్నాయి. శుక్రవారం కబడ్డీ క్రీడాకారులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ క్రీడా దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

కాల్వ పూడికతీత పనులు ప్రారంభం

వలిగొండ : మండలంలోని నేమిలకాల్వ సమీపంలో పొలాలకు సాగునీరందించే కాల్వ పూడికతీత పనులను శుక్రవారం సర్పంచ్ భిక్షపతి ప్రారంభించారు. దివీస్ పరిశ్రమ సహకారంతో పూడికతీత పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో నర్సింహ, మల్లేశం, నరేందర్ రెడ్డి, కృష్ణ, దివీస్ ప్రతినిధులు వెంకట్ రాజు, రావు, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకం పనులు షురూ!

- 2లక్షల 24వేల మొక్కలు నాటేందుకు ప్రణాళికలు రూపొందించిన అధికారులు
- బ్యాగుల్లో మట్టి నింపడం, విత్తనాలు నాటే పనులు పూర్తి



మాసాయిపేటలో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి (ఫైల్)

యాదగిరిగుట్ట రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం అడవుల శాతాన్ని పెంచడమే లక్ష్యంగా హరితహారం కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ ఏడాది హరితహారం కార్యక్రమంలో భాగంగా మండలంలో 2లక్షల 24వేల 200 మొక్కలు నాటేందుకు అధికారులు ప్రణాళిక రూపొందించారు. మండలంలో 23 గ్రామపంచాయతీల్లో 22 నర్సరీలు ఉండగా ఈ నర్సరీల్లో అధికారులు 2లక్షల24 వేల 200 మొక్కలను పెంచనున్నారు. ప్రతి గ్రామానికి 10 వేల మొక్కలు టార్గెట్‌గా ఈ మొక్కలు పెంచుతున్నారు. వీటితో పాటుగా ప్రతి గ్రామానికి 10 ప్రైమరీ బెడ్స్‌ను ఏర్పాటు చేసి, విత్తనాలను వెదజల్లి మొలకెత్తే పద్ధతి ద్వారా మొక్కలను పెంచనున్నారు.

చురుగ్గా సాగుతున్న పనులు

నర్సరీల్లో మొక్కల పెంపకం పనులు చురుగ్గా సాగుతున్నాయి. మొక్కల కోసం పాలిథిన్ కవర్లలో మట్టి నింపే పనులు పూర్తి చేసి ప్రస్తుతం విత్తనాలు నాటే ప్రక్రియను వేగవంతంగా చేస్తున్నారు. ఈ మొక్కలను పెంచడానికి ఆయా గ్రామాల్లో వన సహాయకులను సైతం నియమించారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు న పంచాయతీ సెక్రటరీ, సర్పంచ్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. వచ్చే వానకాలంలో హరితహారం లక్ష్యాన్ని సాధించే దిశలో ముందుకు వెళ్తున్నారు.

పెంచుతున్న మొక్కలు ఇవే..

నర్సరీల్లో పెంచుతున్న మొక్కల్లో ప్రధానంగా నీడనిచ్చే మొక్కలతో పాటు పూల మొక్కలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇందులో టేకు, అడవి తంగెడు, కానుగు, వేప, ఉసిరి, దానిమ్మ, బాదం, ఈత, ఖర్జూర, సీతాఫలం, గులాబి, గన్నేరు, మందార మొదలైన మొక్కలు ఉన్నాయి. ఈ మొక్కలను ఖాళీ ప్రదేశాలతో పాటుగా, ప్రభుత్వ భూములు, కార్యాలయాలు, ప్రైవేటు రంగ సంస్థలు, రోడ్డుకి ఇరువైపులా, ప్రతిఇంటి వద్ద మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

జూన్ నాటికి మొక్కలు సిద్ధం చేస్తాం



మండలంలోని నర్సరీల్లో పెంచుతున్న మొక్కలు బ్యాగ్ ఫిల్లింగ్స్‌ని పూర్తి చేయించాం. ఇప్పుడు విత్తనాలు నాటే ప్రక్రియ జరుగుతుంది. జూన్ నాటికి మొక్కలు సిద్ధం చేసేలా ప్రణాళిక రూపొందించాం. ప్రతీ రోజు ఒక్కొక్క గ్రామానికి తిరుగుతూ పనుల తీరు పర్యవేక్షిస్తున్నాం. ఎప్పటికప్పుడు వారికి తగిన సూచనలు, సలహాలు ఇస్తున్నాం. నాటిన ప్రతి మొక్కనూ పెంచేలా చర్యలు తీసుకుంటున్నాము. రైతులకు అవసరమయ్యే మొక్కలు, పూలు, పండ్ల మొక్కలకు ప్రాధాన్యం కల్పిస్తున్నాం.

– కారం ప్రభాకర్ రెడ్డి, ఎంపీడీఓ, యాదగిరిగుట్ట

ప్రతిఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలి



రామన్నపేట : చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న సీడీపీఓ శైలజ

వలిగొండ : ప్రతిఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ధనమ్మ అన్నారు. మండలంలోని దాసిరెడ్డిగూడెంలో శుక్రవారం మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణులు క్రమం తప్పక ఐరన్ మాత్రలు తీసుకోవాలన్నారు. పుట్టిన బిడ్డలకు వెంటనే ముర్రుపాలు పట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో సునీత, హేమలత పాల్గొన్నారు.

రామన్నపేట : గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని సీడీపీఓ శాగంటి శైలజ అన్నారు. శుక్రవారం వెల్లంకి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలలో నిర్వహించిన శుక్రవారం సభ లో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆకుకూరలు, పప్పులు గుడ్లు, పాలు మొదలగు పోషకాలు గల ఆహారాన్ని తీసుకుంటే తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పావని, అంగన్‌వాడీటీచర్లు అలివేలు, జ్యోతీ, భాగ్య, జ్ఞానేశ్వరి ఆశాలు సరిత, సుగుణ, సుమలత, సరిత పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : పట్టణంలోని అర్బన్‌కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు. గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసనలు, అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోకౌన్సిలర్లు కె. ఎల్లమ్మ, నాజిమాజహాంగీర ఉమాదేవి సూపర్‌వైజర్ కె.పద్మ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

యాదాద్రిలో పలువురి పూజలు

యాదగిరిగుట్ట : యాదాద్రి శ్రీలక్ష్మీనర్సింహస్వామి వారిని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు శ్రీపాల్‌రెడ్డి, బీరెల్లి కమలాకర్‌రావు శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గర్భాలయంలో శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి, ముఖ మండపంలో ఉత్సవమూర్తులకు అష్టోత్తరం, సువర్ణ పుష్పార్చన వంటి పూజల్లో పాల్గొన్నారు. వారి వెంట పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు మంగు భాస్కర్, ప్రధాన కార్యదర్శి గడ్డమీది పాండు, భానుప్రసాద్‌రావు, రామకృష్ణ, సత్యనారాయణరెడ్డి, అలీషరీఫ్ తదితరులున్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



మోటకొండూర్ : కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

భువనగిరి : ప్రభుత్వం అమలుచేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్ఓ డాక్టర్ మల్లికార్జున్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని బొల్లేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధత్వ నివారణ కోసం ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లేపల్లి వైద్యాధికారి యామిని, కంటి వెలుగు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కాంచన, సాయి ప్రసన్న, నవీన్, సురేష్, వినోద్, సబిత, సునంద, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును వినియోగించుకోవాలి

మోటకొండూర్ : మండలంలోని చాడ గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామస్తులు వినియోగించుకోవాలని డాక్టర్ విజయ్ అన్నారు. శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమంలో 107మందికి పరీక్షలు నిర్వహించి 37మందికి అద్దాలు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్ల ఎల్లమ్మ, సిద్దులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం పరిశీలన

వలిగొండ : మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం జిల్లా వైద్యాధికారి మల్లికార్జున్ రావు, కంటి వెలుగు ప్రోగ్రామ్ అధికారి సుమన్ కల్యాణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు, మందులు పంపిణీ చేయాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమిరెల్లి సరితా సంజీవరెడ్డి, వైద్యులు రమేష్, నఈమొద్దీన్, తేజస్విని,సూపర్వైజర్ సువర్ణ వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని సాయినగర్‌లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మల్లికార్జునరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ అధికారి పాపారావు, మండల వైద్యాధికారి యాదగిరి, డాక్టర్ శ్రీవాణి, సూపర్‌వైజర్ అరుంధతి, ఆరోగ్యకార్యకర్తలు గోపాల్, సునిత, అప్తోమెట్రిస్ట్ వెంకన్న, అన్నపూర్ణ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఓవర్ లోడ్ సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

తుర్కపల్లి : విద్యుత్ ఓవర్ లోడ్ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ విప్ గొంగడి సునీత విద్యుత్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆలేరు మండల రైతు వేదిక భవనంలో నియోజకవర్గ విద్యుత్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోయిన వెంటనే, అదే రోజు బిగించేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఫిబ్రవరిలో పవర్ డిమాండ్ ఎక్కువగా ఉంటుందని, ఈ సమస్యను అధిగమించేందుకు యాక్షన్ ప్లాన్ చేయాలని సూచించారు. రైతులు మోటార్ హెచ్‌పీలు పెంచడంతో ఓవర్ లోడ్ సమస్యలు వస్తున్నాయని విద్యుత్ అధికారులు తెలిపారు. అదేవిధంగా కరెంట్ పోల్స్ అవసరమున్నాయని, ట్రాన్స్‌ఫార్మర్స్ చోరీకి గురవుతున్నాయని ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజాదర్బారు లో ఇప్పటి వరకు 13 దరఖాస్తులు వచ్చాయని అందులో కొన్ని పరిష్కరించామని, మిగతా వాటిని త్వరలో పరిష్కరిస్తామని డీఈ తెలిపారు. గుండాల మండలంలో రూ.80 లక్షలు మంజూరయ్యాయని వాటితో ఓవర్ లోడ్ సమస్యను పరిష్కరిస్తామని ఏడీఈ మోత్కూరు బాలు పేర్కొన్నారు. సమావేశంలో డీఈ మల్లికార్జున్, ఏడీఈలు సూర్య, ఆనంద్‌రెడ్డి, బాలు, కృష్ణయ్య ఏఈలు, పలువురు విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం

భువనగిరిటౌన్ : ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అతహార్ అన్నారు. పట్టణానికి చెందిన పలువురు యువకులు శుక్రవారం వైఎస్సార్ టీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కడువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ టీపీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. పార్టీ కార్యకర్తలు స్థానిక సమస్యలపై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమెర్, నితిన్, పృధ్విరాజ్, షకిల్, సాయి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నానని ఎంపీపీ గుత్త ఉమాదేవి అన్నారు. మండల కేంద్రంలోని 10వ వార్డులో చేపట్టిన అండర్ డ్రైయినేజీ నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామా అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.కార్యక్రమంలో జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, రాజు, ఇంద్రసేనారెడ్డి, గాలయ్య, భిక్షం, సత్తయ్య, గోవర్ధన్‌రెడ్డి, ఉషా, చంద్రశేఖర్, వెంకటేశం, సుధాకర్ పాల్గొన్నారు.

వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం

బొమ్మలరామారం : గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని సర్పంచ్ తిరుమల కవితా వెంకటేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని హాజీపూర్ గ్రామంలో హైదరాబాద్ గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వైద్యులు శుభంకర్, శంకాక్, అక్షిత్‌రెడ్డి, ప్రసన్న, ప్రవల్లిక, ఖ్వాజా, సాయికుమార్, సరిత, సౌందర్య, కృష్ణవేణి, పూర్ణ, సురేష్, ముని, భరత్, రాము, విజయ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మడంల పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో శుక్రవారం నార్కెట్ పల్లి కామినేని ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సతీష్, హెఎస్ రేణుక, ప్రిన్సిపల్ రూప తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని వినతి

చౌటుప్పల్ : మండల పరిధిలోని మంథోళ్లగూడెం, నేలపట్ల గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పులువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు శుక్రవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎంపీటీసీలు తడక పారిజాత, చెన్నబోయిన వెంకటేశం, సర్పంచ్ బూర్గు చంద్రకళ, బూ ర్గు కృష్ణారెడ్డి, తడక మోహన్, కొండె శ్రీశైలం తదితరులు ఉన్నారు.

బీటీరోడ్లు నిర్మించాలి

వలిగొండ : మట్టి రోడ్లు ఉన్న గ్రామాలకు బీటీరోడ్లు నిర్మించాలని సీపీఎం మండల కార్యదర్శి సిరిపంగి స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని ఎం.తుర్కపల్లి గ్రామంలో నిర్వహించిన పార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎం. తుర్కపెల్లి నుంచి మోగిలిపాక వరకు అదేవిధంగా ఎం. తుర్కపెల్లి నుంచి పల్లెర్ల వరకు బీటీ రోడ్డును నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మెరుగు వెంకటేశం వెల్మకన్నె బాలరాజు, సల్ల ఐలయ్య, స్వామి, తుమ్మల సంజీవరెడ్డి,నర్సిరెడ్డి, బొక్క వెంకటరెడ్డి,సల్ల రాజయ్య, మురళి పాల్గొన్నారు.

స్టడీమెటీరియల్ అందజేత

తుర్కపల్లి : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల్లోని పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం సీటెక్ సాఫ్ట్‌వేర్ కంపెనీ అధినేత పిన్నపురెడ్డి శైలేందర్‌రెడ్డి సహకారంతో ఆయన తండ్రి పిన్నపురెడ్డి రాంరెడ్డి స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ఆపరేషన్ హెడ్ ప్రదీప్‌రెడ్డి, మాజీ ఎంపీపీ భూపాల్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి డొంకెన రాజుగౌడ్, శేఖర్ గౌడ్, భాను, వంశీగౌడ్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామానికి చెందిన కేసరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందిచంని క్యాలెండర్‌ను శుక్రవారం కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ దీపక్ తివారీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేసరి యూత్ అధ్యక్షుడు బాల్‌నర్సయ్య, నర్సింగరావు, ఆంజనేయులు శివలింగం, అనిల్ పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



ఆత్మకూరు(ఎం) : రాస్తారోకో చేస్తున్న బీజేవైఎం నాయకులు



ఆలేరులో..

ఆత్మకూరు(ఎం): పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు పొనగాని రవీందర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యను వ్యాపారం చేస్తూ నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వ విద్యను దూరం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, బొట్టు అబ్బయ్య, మజ్జిగ నరేష్, కాశీనాథ్, నాగం సత్తిరెడ్డి, కందుల సంతోష్, మణికాంత్, ఏపూరి మల్లేషం, లోడి రాజు, మత్స్యగిరి పాల్గొన్నారు.

రాజాపేట : పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్ షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్లను వెంటనే విడుదల చేయాలని బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి రాజ్యం నగేష్, మండల అధ్యక్షుడు బూర్గు శేఖర్‌రెడ్డి అన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని వివేకానంద సెంటర్‌లో బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాధాన కార్యదర్శి మార్క శివకుమార్, కోశాధికారి పుప్పాల నరేష్, నాయకులు కొల్లూరి రమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

గుండాల : ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని మండల కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో శుక్రవారం ఆ సంఘం నాయకులు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు మచ్చ వివాకర్‌రెడ్డి, నాయకులు విజయ్‌రెడ్డి, జి.సురేష్, రమేష్, చంద్రశేఖర్, శేఖర్, నవీన్, శంకర్, స్వామి పాల్గొన్నారు.

తుర్కపల్లి : విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లను చెల్లించాలని బీజేవైఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేవైఎం మండల అధ్యక్షుడు పాముల ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన నిరసనలో పార్టీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ మాట్లాడారు.. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పూర్తి స్థాయిలో సమకూర్చడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కన్వీనర్ నరేంద్రనాయక్, పార్టీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణగౌడ్, డొంకెన రాజుగౌడ్, శ్రీనివాస్, బోరెడ్డి పురుషోత్తంరెడ్డి, రాగుల శేఖర్, నర్సింహానాయక్, పాండునాయక్, ప్రవీణ్, వెంకటేష్, కృష్ణ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వ విధానాలకు నిరసనగా బీజేవైఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షుడు తూంకుంట గణేష్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లతో పాటు పాఠ్య పుస్తకాలను సమకూర్చడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రంగా రామాగౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు జగ్గర్ల ఆనంద్ గౌడ్, ఎంపీటీసీ ఫక్కీరు రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చీర గణేష్, రవిశంకర్, డాక్టర్ పాండు, నర్సింహ, సంతోష్‌రెడ్డి, గోపాల్, లక్ష్మణ్, వెంకటేష్, గాంధీనాయక్ పాల్గొన్నారు.

బీబీనగర్: విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు, ఫీజురీయింబర్స్ మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్‌కుమార్, వినయ్, విశ్వనాథ్, శ్రీధర్, జంగారెడ్డి, సుమన్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, సాయితేజ, రాజు, అనిల్, వంశీ పాల్గొన్నారు.

ఆలేరు : ప్రభుత్వం విద్యార్థుల స్కాలర్‌షిప్స్, ఫీజురీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో స్థానిక రైల్వే గేటు వద్ద మెయిన్ రోడ్డుపై విద్యార్థులు శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా కార్యదరి కమటం ప్రశాంత్, పట్టణ అధ్యక్షుడు పేరపు ఆనంద్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బడుగు జహంగీర్ మాట్లాడారు. విద్యా సంవత్సరం ముగింపు దశకు చేరుకున్న ప్రభుత్వం ఇప్పటి వరకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు, స్థానిక కౌన్సిలర్ సంగు భూపతి, జిల్లా కార్యవర్గ సభ్యుడు పాశికంటి సంపత్, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి పులిపలుపుల మహేష్, ఉపాధ్యక్షుడు కళ్లెం రాజు, కార్యదర్శులు అయిలి సందీప్, మురళి, భాస్కర్, వెంకటేష్, ప్రదీప్, అరవింద్, శ్రావణ్, అనిల్, ఉదయ్, మున్నా, సాయికృష్ణ పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహం



క్రీడాకారులతో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట రూరల్ : గ్రామీణ క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వంగపల్లిలో మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి గ్రేస్ బాల్ క్రికెట్ పోటీలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తూ, ప్రతీ గ్రామంలో క్రీడా మైదానాలను ఏర్పాటు చేస్తుందన్నారు. గ్రామాల్లో ప్రతీ క్రీడాకారుడు తమ ప్రతిభను వెలికి తీసి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. అనంతరం టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. కాగా సిద్దిపేట– గజ్వేల్ జిల్లాల మధ్య జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో గజ్వేల్ జట్టు విజయం సాధించి ఫైనల్‌కు అర్హత సాధించింది. కార్యక్రమంలో ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు రేపాక స్వామి, ఆర్గనైజర్స్ కానుగు రాజీవ్ గౌడ్, ఎండీ అజ్జు, కానుగు బొట్టు రాజుగౌడ్, కప్పల నరేష్, కానుగు లక్ష్మణ్, బండి మహేష్, గోపికృష్ణ, రాజు, మహేష్, కృష్ణస్వామి, నవీన్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పలువురికి ఆర్థికసాయం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని అంగడీ బజార్‌కు చెందిన నిరుపేదరాలు మెండె శోభ(45) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. మన మోత్కూరు వాట్సాప్ గ్రూపు ఆధ్వర్యంలో రూ.15 వేల ఆర్థికసాయాన్ని మృతురాలి తల్లి అండాలుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రూపు సభ్యులు దబ్బెటి సోంబాబు, కారుపోతుల వెంకన్న, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, కోమటి మత్స్యగిరి, ఎస్.ఎన్.చారి, అవిశెట్టి యాదగిరి, తమ్మినేని శ్రీనివాసరావు, కొయ్యలకారి నరేందర్ పాల్గొన్నారు.

ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

నిరుపేద కుటుంబానికి చెందిన మెండె శోభ మృతి పట్ల ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ సంతాపం తెలిపి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎస్.ఎన్.చారి, వెలిమినేటి జహంగీర్, కాపర్తి సైమన్, కల్వల నరేష్, సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని శారాజీపేట గ్రామానికి చెందిన కొండ్రాజు శివకు ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమకూర్చిన రూ.50 వేల ఆర్థికసాయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బత్తుల నరేందర్‌రెడ్డి, దూడల సంతోష్‌కుమార్, శ్రీధర్, సిద్దులు, లింగమూర్తి, కంతి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

బీబీనగర్ : మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని ఏర్పాటు చేసుకున్న కుటీర పరిశ్రమలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కుటీర పరిశ్రమల ద్వారా లబ్ధి జరుగుతున్న తీరు, శ్రమ, మార్కెటింగ్ విధానం తదితర అంశాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వెలుగు ఏపీయం శ్రీనివాస్, సీసీ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

తొంట కృష్ణకు సన్మానం

భువనగిరి : ట్రూ టీచర్స్ కోయలిషన్స్ (టీటీసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆత్మకూర్(ఎం) మండలం కొరటికల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తొంట కృష్ణ ఎన్నికయ్యారు. శుక్రవారం పట్టణంలోని రహదారి బంగ్లా వద్ద జరిగిన ఆత్మీయ సమావేశంలో టీటీసీ, దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, టీటీసీ జిల్లా అధ్యక్షుడు బండారు రవివర్ధన్, బట్టు రాంచంద్రయ్య, తొంట యాదగిరి, బర్రె సుదర్శన్, నాగమల్లు, సత్యం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

మోత్కూరు : అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని లింగాల జైపాల్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ కేంద్రంలోని జ్యోతిరావు పూలే చౌరస్తా నుంచి సినిమా టాకీస్ మీదుగా నిర్మిస్తున్న డ్రైయినేజీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైయినేజీ నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా చేస్తున్నారని ఆరోపించారు. కనీసం రెండు ఇంచుల మందం కూడా కాంక్రీట్ పనులు చేయడం లేదన్నారు. వాటర్ క్యూరింగ్ సక్రమంగా చేపట్టాలన్నారు.

వలీసాబ్ అలీ దర్గా ఉత్సవాలు

ఆత్మకూరు(ఎం) : మండలంలోని రాయిపల్లిలో గల వలీసాబ్ అలీ దర్గా ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ తర్వాత వచ్చే మొదటి శుక్రవారం ఈ దర్గా ఉత్సవాలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని గ్రామస్తులు తెలిపారు. ఈ ఉత్సవాలకు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు రావడంతో పండుగ వాతావరణం సంతరించుకుంది. కార్యక్రమంలో సర్పంచ్ పంజాల సుమతి, పీఏసీఎస్ డైరెక్టర్ పంజాల వెంకటేష్ పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి సహకరించాలి

యాదగిరిగుట్ట : పట్టణంలో నిర్మించనున్న ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి కుల సంఘం సభ్యులంతా సహకరించాలని ఆ సంఘం నాయకుడు ఆకవరం కృష్ణ కోరారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో ముదిరాజ్ భవన నిర్మాణానికి ఆలేరు పట్టణానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకుడు బండారి నారాయణ యాదగిరిగుట్టలోని చాకలి గిద్దె వద్ద గల సర్వే నంబర్ 158లో ఉన్న 300గజాల స్థలాన్ని భవన నిర్మాణం కోసం విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థలం పత్రాలను నాయకులు ఆకవరం కృష్ణ, సంఘం సభ్యులకు అందజేశారు. సమావేశంలో ఆకుల రవి, పల్లెపాటి రాంచందర్, పల్లెపాటి రాంనర్సయ్య, ఆకుల గిరిబాబు, లింగాల సుధాకర్, పల్లెపాటి భాస్కర్, అరుణ్ తదితరులున్నారు.

పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలి

భువనగిరి : గ్రామాల్లో రాత్రి సమయాల్లో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం భువనగిరి అధ్యక్ష, కార్యదర్శులు దేవునూరి బాలయ్య, పాక జహంగీర్, జిల్లా కమిటీ సభ్యుడు ర్యాకల శ్రీనివాస్ అన్నారు. తాజ్‌పూర్ గ్రామంలోని గులాని నర్సింహకు చెందిన మేకలను ఇటీవల దొంగలు అపహరించుకు పో యారు.శుక్రవారం నర్సింహను కలిసి మాట్లాడా రు. వారి వెంట సోమన బాల య్య, లక్ష్మణ్, బా లరాజు, నగేష్, రవి,రాములమ్మ, అశోక్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

బొమ్మలరామారం : మునిగడప వద్ద కారు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన బిట్టు వెంకటేష్ –రాజమణి కుటుంబ సభ్యులను శుక్రవారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన సిద్దగొని సుదర్శన్ గౌడ్ మాతృమూర్తి లక్ష్మీనర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పోలగొని వెంకటేష్ గౌడ్, బాల్ నర్సింహ, మలేష్, సుదర్శన్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, ఆలేరు మాజీ ఎంఎల్ఏ బూడిద భిక్షమయ్యగౌడ్ వేర్వేరుగా లక్ష్మీ నర్సమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సుధగాని హరిశంకర్ గౌడ్, పడాల శ్రీనివాస్‌లు, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రంగా రామాగౌడ్, జగ్గర్ల ఆనంద్ గౌడ్, ఎంపీటీసీ ఫక్కీరు రాజేందర్ రెడ్డి, చీర గణేష్, రవిశంకర్, పాండు, గూలారి నర్సింహ, సంతోష్ రెడ్డి, గోపాల్, లక్ష్మణ్, వెంకటేష్ గాంధీ నాయక్, వెంకటేష్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ బాల్ నర్సింహ, బోనంకూర మలేష్, మైలారం సుదర్శన్ పాల్గొన్నారు.